875) మధ్యమావతి

ప|| ఇద్దరి తమకము ఇటువలెనే| పొద్దున ఏమని బొంకుదమయ్యా ||

చ|| లలి నాకధరము లంచమీయగా| పలుసోకులై మరగెనవే|
పిలువగరాగా బెరసి నిందవడె| పొలతికి ఏమని బొంకుదమయ్యా ||

చ|| అడుగుకొనుచు నిన్నంటి పెనగగా| తడయక నఖములు తాకెనవే|
తోడుకొనిరాగా దూఱు మీదవడె| పొడవుగ ఏమని బొంకుదమయ్యా ||

చ|| పెక్కులు చెవిలో ప్రియములు చెప్పగా| ముక్కున జవ్వాది మోచెనదే|
ఇక్కడ శ్రీవేంకటేశుడ సడివడె| పుక్కటి నేమని బొంకుదమయ్యా ||